ANDHRA PRABHA 24/4/2007



# అచ్చంగా 'అహింసా' సిల్క్

"గుడ్లు కూడా ముట్టుకోనండీ! నేను పూర్తిగా శాకాహారిని. ప్రాణులను చంపడం మహా పాపం కదా!" అంటూ మిమ్మల్ని మీరే గొప్పమనుషులుగా చెప్పుకుంటున్నారా? పెళ్లిళ్లకూ, ప్రత్యేక సందర్భాలకూ ఏ బట్టలు కట్టుకెళుతున్నారు? "పట్టుచీరె, పట్టుపంచెలు వెళుతున్న సందర్భాన్ని బట్టి జరీలో హెచ్చుతగ్గులుంటాయి" ఇదేనా మీ సమాధానం? ముందు శాకాహారులమని వేసుకున్న ముద్రను తీసవతల పారేయండి!

ఇదేమిటీ బోడిగుండుకూ, మోకాలికీ ముడి పెడుతున్నట్లుందే? అనుకుంటున్నారా? ఎక్కేదుకాణం, దిగేదుకాణంగా తిరిగి తిరిగి, వెతికి వెతికి పరిశీలించి ఎంపిక చేసి మరీ మీరు కొనుగోలు చేసే పట్టుబట్టలు, ఎన్నిప్రాణులను బలితీసుకుని రూపొందుతాయో తెలుసా?

"ఒక పట్టుచీరె తయారు కావడానికి దాదాపు 40 నుంచి 50 వేల పట్టుపురుగులను చంపవలసి వస్తుంది. వాటిని చంపకుండా వదిలేస్తే, అవి చిత్రవర్ణాల సీతాకోకచిలుకలుగా మారి, మకరంద సేకరణకు దోహదం చేసి, ప్రకృతిని అందగింపజేసి, పొలాలను పురుగుల నుంచి పాడవకుండా కాపాడుతాయి"అంటున్నారు కుసుమ రాజయ్య. హైదరాబాద్‌కు చెందిన కుసుమ రాజయ్య 'అహింసా సిల్క్స్' పేరిట కష్టం లేకుండా సులువైన పద్ధతిలో నేసేవిధంగా పట్టువస్త్రాలు తయారు చేస్తున్నారు. ఆంధ్ర చేనేత సహకార సంఘంలో అధికారి.

"ఈ లోకంలోని అన్ని ప్రాణులకూ సంపూర్ణంగా జీవించే హక్కు వుంది. మన స్వార్థం కోసం వాటిని చంపడం తప్పని నా అభిప్రాయం. మునుపటి అధ్యక్షులు ఆర్.వెంకటరామన్ గారి సతీమణి జానకిగారు, ఓసారి మా ఆప్కో దుకాణానికి వచ్చారు. పట్టుపురుగులను చంపకుండా నేసిన పట్టుచీరలేవైనా ఉన్నాయా అని ఆరా తీశారు. నటి అమల కూడా అలాగే అడిగారు. అప్పుడే నాకు ఆ ఆలోచన వచ్చింది. చేసి చూద్దామని పరిశోధనలోకి దిగాను. 1992లో శాంపిల్‌కు రెండు చీరెలు నేశాను. పట్టుపురుగు శత్రువుల నుంచి తన గూటిని రక్షించుకునేందుకు గూటిచుట్టూ పట్టుదారాలతో రక్షణ కవచాన్ని అల్లుకుంటుంది. ఏడు రోజుల వయసున్న ఆ గూళ్లను మరిగే నీటిలో పడేసి, పట్టుదారాన్ని సేకరిస్తారు. అహింసా సిల్క్స్ తయారు చేసే విధానమే వేరుగా ఉంటుంది. తమ గూళ్లను విడిచి, ఒక దశలో పట్టుపురుగులు బయటికి ఎగిరిపోతాయి. ఆ తరువాత ఆ గూళ్లలో మిగిలిన పట్టును సేకరించి నూలు వడికి, వస్త్రాలు నేయాలి. ఈ దారాలు కొంచెం గట్టిగా అనిపించినా, చాలా మృదువుగా ఉంటాయి. వీటితో వస్త్రాలు నేయటం చాలా శ్రమతో కూడినపని. ఛత్తీస్‌గఢ్‌లోని లోహియా మిల్స్‌వారు. ఈ పట్టుతో వస్త్రాలు నేయటంలో నాకు సాయపడేందుకు ముందుకు వచ్చారు. కానీ ఎవరు పడితే వారీ పట్టును నేయలేరు. నల్లగొండలోని చేనేత పని వారిని వెతికి మరీ పట్టుకున్నాను. మామూలు పట్టు వస్త్రాల కన్న, వీటిని నేసేందుకు కూలి ఎక్కువగా ఇవ్వవలసి ఉంటుంది. అయినా ఫరవాలేదనుకున్నాను" అంటున్న రాజయ్య. ఈ పద్ధతిలో చీరెలు, సల్వార్, పంచెలు, దుపట్టాలా వుండే స్టోల్ తయారు చేస్తున్నారు. మామూలు పట్టుకన్నా, ఈ అహింసాసిల్స్ బట్టలు, ధరించేందుకు మెత్తగా, ముడుచుకుపోకుండా, చెమటను పీల్చుకునేవిగా ఉంటాయని చెబుతున్నారాయన.



మేనకాగాంధీ, నటి అమల, శీలాదీక్షిత్, మేఘవతి సుకర్ణో పుత్రి (ఇండొనీషియా మాజీ అధ్యక్షురాలు), పండిత రవిశంకర్... వీరందరూ రాజయ్య గారి రెగ్యులర్ కస్టమర్లు. ఈ జాబితాలో ఇంకా చాలామంది పెద్దలే వున్నారు.

"అమెరికా నుంచి వచ్చిన జెనిఫర్ యోస్ట్, తన పెళ్లికి కావలసిన పొడుగాటి గౌన్‌ను, ఈ అహింసా సిల్క్ బట్టతోనే నేయించుకుని తీసుకుపోవడం నేనెప్పటికీ మరువలేను..." అంటున్న రాజయ్య, ఈ మే నెలలో, చెన్నయ్‌లో ఎగ్జిబిషన్ నిర్వహించబోతున్నారట.

"www.ahimsasilks.com' అనే వెబ్‌సైట్‌ను సంప్రదించి, కావలసిన బట్టలను కొనుగోలు చేసే వీలుందట!

ఇహనేం? సీతాకోకచిలుకల పలురంగులను చూసి ఆనందిస్తూ, పట్టుచీరలు కట్టుకుంటే సరి!

- నీరజ








కుసుమ రాజయ్య

# ఆకట్టుకున్న 'అహింసా సిల్క్'

## గాంధీ జయంతికి గోయెత్ - జెంత్రమ్ నజరానా



అమితా దేశాయ్



గాంధీ జయంతి సందర్భంగా నాంపల్లి గోయెత్-జెంత్రమ్‌లో అహింసా మల్‌బరీ సిల్క్ దుస్తులతో ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఛాయా చిత్రాలతో పాటు అహింస, ఇకో-ఫ్రెండ్లీ విధానంలో రూపొందించిన దుస్తులు ఈ ప్రదర్శనలో అందరినీ ఆకర్షిస్తున్నాయి. ఇది కుసుమ రాజయ్య కాన్‌సెప్ట్. ఆయన ఆప్కోలో టెక్నికల్ ఆఫీసర్‌గా పని చేస్తూ రామంతపూర్‌లో ఉంటున్నారు. పురుగును చంపకుండా సిల్క్‌ను తీసే విధానాన్ని కనుగొన్నారు. పూర్వ రాష్ట్రపతి వెంకట్రామన్ భార్య జానకి ప్రోత్సాహంతో ఆయన ఆచరణలోకి తెచ్చారు. 2001లో ఈ విధానంలో రూపొందించిన చీరలు వెలుగులోకి వచ్చాయి. ఆయనకు 2006లో పేటెంట్ లభించింది. అహింసావాదులకు ఈ దుస్తులను అందుబాటులో ఉంచడమే లక్ష్యమని రాజయ్య అన్నారు.

మనం ధరించే దుస్తుల కోసం పురుగులను ఎందుకు చంపాలని ఆయన ప్రశ్నిస్తున్నారు. మామూలుగా కకూన్ (గూడు)లో పురుగు బతికి ఉన్నప్పుడే వేడి నీళ్లలో వేసి చంపి సిల్క్ దారం తీస్తారు. దాంతో చీరలు ఇతరత్రా దుస్తులను తయారు చేస్తారు. ఇది ఎప్పటి నుంచో ఉన్న విధానం. అయితే రాజయ్య విధానం ఏమిటంటే... కకూన్‌లో పురుగు బతికే ఉంటుంది. పురుగు బయటకు వచ్చాక దారం తీస్తారు. దీనికి దానికి పది రోజుల తేడా. క్వాలిటీలో మాత్రం బోలెడంత తేడా కనిపిస్తుంది. రాజయ్య కాన్‌సెప్ట్‌లో తయారైన చీరలు చాలా స్మూత్‌గా ఉంటాయి. ఒక్కో చీరకు మామూలు పద్ధతిలో ఆరు వేల పురుగులు కావాల్సి ఉంటుంది. అదే ఈ పద్ధతిలో అదనంగా మూడు రెట్లు కావాలి. అందుకే మామూలు చీర ధర రెండు వేల రూపాయలు ఉంటే, ఇది రెట్టింపు పలుకుతోంది. ధర ముఖ్యం కాదు, అహింస చీర ధరించామనే తృప్తి లభిస్తుంది కదా అని జర్మన్ కల్చర్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమితా దేశాయ్ వ్యాఖ్యానించారు. ఇప్పుడు చాలామంది అహింసా సిద్ధాంతం వైపు మళ్ళుతున్నారు. అందుకే రాజయ్య కూడా ఈ దుస్తులకు అహింస అని ట్యాగ్‌లైన్ తగిలించారు. తమిళనాడులో ఎక్కువ చైతన్యం ఉందని, ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడిప్పుడే చైతన్యులవుతున్నారని రాజయ్య చెప్పారు. మహాత్మాగాంధీ ఉపన్యాసాల కేసెట్స్ వినడం, అహింసాపథ్‌లో జానకి వెంకట్రామన్‌ను కలసి మాట్లాడిన స్ఫూర్తితో ఈ విధానాన్ని వెలుగులోకి తెచ్చినట్లు ఆయన వివరించారు. సహజ సిద్ధమైన ప్రకృతిని కాపాడుకోవలసిన అవసరం ఉందని, అందుకే అందరూ అహింసా విధానంలో తయారైన దుస్తులను ధరించాలని ఆయన కోరుతున్నారు. ఈ ప్రదర్శన ఈనెల 14వ తేదీ వరకు కొనసాగుతుంది. ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అందుబాటులో ఉంటుందని అమితా దేశాయ్ తెలిపారు.

– ప్రభాతవార్త, హైదరాబాద్

ఎగ్జిబిషన్



అహింస విధానంతో రూపొందించిన సిల్క్ చీరను చూడండి

# ఇదేమంత త్యాగం కాదు

## దర్శకురాలు కవుల సరస్వతి

'డాక్యుమెంటరీ సర్కిల్'కు కవుల సరస్వతిని ప్రత్యేకంగా పరిచయం చేయనక్కర లేదు. నర్సీపట్నం రంగురాళ్ళు, విశాఖ మత్స్యకారుల జీవితాలు, పర్యావరణం, సిటీ ట్రాఫిక్...ఇలా ఎన్నో చైతన్యవంతమైన డాక్యుమెంటరీలు నిర్మించి తనదైన గుర్తింపు పొందిన యువ సంచలన దర్శకురాలు సరస్వతి. ఇప్పుడు 'వీవింగ్ లైవ్స్' అంటూ అహింసా సిల్క్‌పై డాక్యుమెంటరీని హైదరాబాద్ జర్మన్ కల్చర్ సెంటర్ సౌజన్యంతో రూపొందించారు. సోమవారం మీడియా కోసం హెర్మిటేజ్ కాంప్లెక్స్‌లోని గోయెత్-జెంత్రమ్‌లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా 'వార్త' ప్రతినిధి సరస్వతితో కాసేపు మాట్లాడారు.



డాక్యుమెంటరీల గురించి కాసేపు పక్కన పెడితే...సరస్వతి గురించి తెలుసుకోవలసిన, ఆదర్శంగా తీసుకోవాల్సిన విషయాలు చాలా ఉన్నాయి. ఆమె సిల్క్ దుస్తులు ధరించరు. అహింసావాది. గాంధేయ సిద్ధాంతాలు, స్వామి వివేకానంద స్ఫూర్తితో ఆఖరకు జంతువుల చర్మంతో తయారు చేస్తున్న చెప్పులను కూడా ధరించడం లేదు. రబ్బర్ స్లిప్పర్స్ మాత్రమే ధరిస్తున్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవాలంటూ చిన్న వయసులోనే తనదైన త్యాగాలు చేస్తూ ముందుకెళుతున్నారు. నేడు గాంధీ జయంతి. గాంధీ అహింసా సిద్ధాంతం మళ్లీ ఈతరంలో ఊపందుకుంటోంది. ఇందుకు తాజా ఉదాహరణగా సరస్వతిని చెప్పుకోవచ్చు. 'ఇదేం త్యాగం కాదు. అంత పెద్ద మాటలు ఉపయోగించకండి. నా కోసం, నా సంతృప్తి కోసం ఇలా ఉంటున్నాను. నాకేం దేశాన్ని మార్చేయాలన్నంత పెద్ద పెద్ద కోరికలు అంటూ ఏమీ-లేవు" అని చెబుతున్నారు చూడండి.

**? ముందుగా ఈ డాక్యుమెంటరీ గురించి చెప్పండి?**

. కుసుమ రాజయ్య గారి అద్భుత కాన్‌సెప్ట్ నాకు నచ్చింది. మామూలుగా సిల్క్ దుస్తులు తయారు చేయాలంటే ఎన్నో పురుగులను చంపాలి. అలా చంపకుండా కూడా దుస్తులు తయారు చేయవచ్చు అని రాజయ్య నిరూపించారు. ఇలాంటి అద్భుతమైన కాన్‌సెప్ట్‌ను డాక్యుమెంటరీ చేసే అవకాశం లభించడం సంతోషం అనిపించింది.

**? ఇందాక చెప్పులు కూడా త్యజించాను అని చెబుతున్నారు... వివరంగా చెప్పండి?**

. ఇది ప్రచారం కోసం కాదు, నా సంతృప్తి కోసం. మాది వెజ్ కుటుంబం. అయితే స్నేహితుల వల్ల నాన్‌వెజ్ అలవాటైంది. యుజిసిలో పని చేస్తున్నప్పుడు కొన్ని పరిశోధనల కోసం గాంధీ పుస్తకాలు చదివాను. అప్పుడు నాన్‌వెజ్ తీసుకోకూడదని నిర్ణయించుకున్నాను. అలాగే మనం సౌకర్యంగా ఉండేందుకు ఇంకొకరిని బలి చేయకూడదు. ఉదాహరణకు చూస్తే చెప్పులు. ఒక జంతువును బలి చేసి దాని చర్మంతో చెప్పులు తయారు చేస్తున్నారు. వాటిని మనం ధరించడం ఎంత వరకు సమంజసం అనిపించింది. అందుకే లెదర్ చెప్పులకు గుడ్ బై చెప్పాను.

**? నిజమే, ప్రకృతి అనేది సహజం. మొదటి నుంచి కూడా ఇలాగే కొనసాగుతోంది. దాన్ని మనం మార్చలేం కదా?**

. మార్చాలనేది నా తపన కాదు. ఎవరినో మార్చాలని, దేశాన్ని మార్చేయాలనేది నా ఆలోచనే కాదు. మన వరకు మనం ఆచరించగలిగితే కొంతలో కొంత మార్పు వస్తుందనేది నమ్మకం.

? అలా చూస్తే చాలా త్యాగాలు చేయాల్సి వస్తుంది...

. త్యాగం అనే పెద్ద మాట వాడకండి. ఇది జస్ట్ నా శాటిస్‌ఫ్యాక్షన్, అంతే.

**? ఇంతకీ మీరేమైనా చెప్పాలనుకుంటున్నారా?**

. నాకు పర్యావరణం అంటే చాలా ఇష్టం. పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా డాక్యుమెంటరీలు నిర్మించే ప్రయత్నంలో ఉన్నాను.

### ఇన్‌స్పిరేషన్

ఒక ఆనందం వెనక ఒక దుఃఖం. ఉదాహరణకు సింగూరు విషయమే తీసుకోండి. అక్కడ పది వేల మంది నిరాశ్రయులవుతున్నారు. డ్యామ్‌ల విషయమే తీసుకోండి... ప్రకృతిని నాశనం చేసి నిర్మిస్తున్నారు. అలా అని డ్యామ్‌లు వద్దనలేం. ఇలాంటి చాలా విషయాలు నన్ను బాగా బాధపెడుతున్నాయి. అఫ్‌కోర్స్, నేనేకాదు, చాలామంది బాధపడుతున్నారు. అందుకే అహింసా సిద్ధాంతాన్ని ముందుకు తీసుకురావాలి. అరాచకాలను కొంతయినా తగ్గించేందుకు యువత కృషి చేయాలి.

**? ప్రస్తుతం ఏం చేస్తున్నారు?**

. ఒక ఎన్‌జిఓలో పని చేస్తున్నాను. పెస్టిసైడ్స్ లేకుండా చేసే వ్యవసాయం గురించి రైతుల కోసం డాక్యుమెంటరీలు నిర్మిస్తున్నాను. మూసీ కాలువ వల్ల ఎందరి జీవితాలు బలవుతున్నాయో ఒకటి చేశాను. సిటీ ట్రాఫిక్ గురించి ఒక ప్రాజెక్ట్ చేశాను. మంచి విత్తనాలపై ఇంకొకటి చేశాను. నర్సీపట్నం రంగురాళ్లను మీరు చూసే ఉంటారు. అలాగే విశాఖ మత్స్యకారుల జీవితాలను చూపించాను.

**? ఇంకేం చేయాలనుకుంటున్నారు?**

. రేపటి గురించి ఆలోచించే మనస్తత్వం కాదు. కానీ, చేయాలి, చాలా చేస్తాననే నమ్మకమైతే ఉంది. నేనసలు అనుకోకుండా ఈ రంగంలోకి వచ్చాను. చిన్నప్పటి నుంచి పెయింటింగ్స్ అంటే ఇష్టం. నా గీతలు నాకు నచ్చక వదిలేశాను.





# అహింసే బ్రాండ్

సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, నమస్తే తెలంగాణ :

కాలం మారింది. దానికనుగుణంగా ఫ్యాషన్ ప్రపంచంలోనూ అనేక మార్పులు. లైఫ్ స్టయిల్‌లోనూ ఎన్నెన్నో వింతలు. ఆహారంతో పాటు ఆహార్యంలోనూ అంతే! మాంసాహారం వద్దు. శాకాహారమే బెస్ట్.. అంటూ విస్తృతంగా ప్రచారం చేసే సంస్థలు ఉన్నాయి. కానీ మనం ధరించే డ్రెస్సుల మూలంగానూ కొన్ని జీవులు బలవుతున్నాయని తెలిస్తే.. అవును నిజం! ఈ ఆలోచనే ఒకరి మదిలో తొలచింది. ఫలితంగానే అహింసా సిల్క్ పుట్టింది. అది కూడా తెలంగాణలోనే కావడం విశేషం. ఆప్కోలో అధికారిగా పని చేసి పదవీ విరమణ చేసిన కుసుమ రాజయ్య పరిశోధన ఫలితమే. ఇప్పుడది అంతర్జాతీయ ఫ్యాషన్ ట్రెండ్‌లో సరికొత్త పదంగా మారింది.

మన ఉత్పత్తులకు విదేశాల్లోనూ పెరుగుతున్న ప్రాచుర్యం

ఉత్పత్తిలో జీవ కారుణ్యం

అదనపు సొబగులతో విదేశీ ఆకృతులు

తెలంగాణలో సృష్టి.. అంతర్జాతీయంగా డిమాండ్

### మన సిల్క్.. విదేశీ డిజైనర్లు

లండన్‌కు చెందిన ఇవానా బాసిలోటా ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్. ఆమె తెలుపు రంగు ఫ్యాబ్రిక్‌ను కొనుగోలు చేసి అనేక రకాల డ్రెస్సులను రూపొందిస్తున్నారు.



ఇవానా బాసిలోటా

ఎథికల్ సిల్క్ కంపెనీ పేరిట సిల్క్ డిజైన్లు, గార్మెంట్ల వ్యాపారాన్ని సాగిస్తోన్న ఐర్లాండ్‌కు చెందిన ఇజాపవర్ ఈ ఫ్యాబ్రిక్‌ను పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నారు.

జర్మనీకి చెందిన ఫ్యాషన్ డిజైనర్ డా.మాషియస్ లాంగర్ 'యూటె లిచ్‌టర్- డై హ్యాండ్ వెబెరిన్' పేరిట డిజైన్లను ఉత్పత్తి చేస్తున్నారు.

జర్మనీలోని లీప్‌జిగ్ ప్రాంతానికి చెందిన డా.మాషియస్ లాంగర్ అహింసా సిల్క్ వస్త్రాన్నే తయారు చేస్తున్నారు.

బెర్లిన్‌లో బొటిక్‌ను నిర్వహిస్తోన్న కత్రిన్ నిమ్మెని వెజిటెబుల్ కలర్స్‌తో వస్త్రాలను రూపొందిస్తున్నారు.



కత్రిన్

ఈ వస్త్రాలపై ఆర్ట్ డిజైన్‌ను వినూత్నంగా వేయాలని స్వీడన్‌లోని అంట్‌వెర్ప్‌లో నివాసముంటున్న ఎన్నారై అంజా బన్నాలీ అధ్యయనం చేస్తున్నారు. ఆమ్‌స్టర్డంలో ఉండే జాడెక్ ట్రూ కలర్స్‌తో అన్ని రకాల డ్రెస్సులను తయారు చేయిస్తున్నారు.

ఇటలీకి చెందిన డిజైనర్ మార్గరేట్ అహింసా సిల్క్‌తో అధిక లాభాలను గడిస్తున్నారు. ఆమె సహకారంతో పేటెంట్ రైట్స్ హోల్డర్ కుసుమ రాజయ్య దంపతులు ప్రత్యేకంగా కుట్టించిన గౌనును పోప్‌కు బహుకరించారు.

**చీరలే కాదు.. అన్ని రకాలు**

అహింసా సిల్క్‌తో ఇక్కత్ చీరలతో పాటు అన్ని రకాల డ్రెస్సులు ఉత్పత్తవుతున్నాయి. విదేశీ డిజైనర్లు తెలుపు రంగు ఫ్యాబ్రిక్‌నే కొనుగోలు చేస్తున్నారు. వారి వెబ్‌సైట్లతో పాటు షోరూముల ద్వారా విక్రయాలు సాగుతున్నాయి. ఫ్యాబ్రిక్ మీటరుకు రూ.750 వరకు పలుకుతోంది. ఇక్కత్ చీరలైతే 10 వేల నుంచి 20 వేల వరకు పలుకుతున్నాయి.

**అహింసా సిల్క్ ఎలా వచ్చిందంటే..**

ఒక్క గ్రాము సిల్క్ దారం(పట్టు) ఉత్పత్తికి 15 పురుగులు చనిపోతాయి. అంటే 1500 పట్టుగూళ్లు నీళ్లల్లో వేడి చేస్తే 100 గ్రాములు వస్తుంది. అలా వేడి చేయడం ద్వారా గూళ్లల్లోనే చనిపోతాయి. ఒక్క పట్టు చీర ఉత్పత్తికి 50 వేల పురుగులను చంపాలన్న మాట! పట్టు పురుగులను చంపకుండా దారాన్ని తయారు చేయాలన్న సంకల్పం నుంచి ఉద్భవించినదే 'అహింసా సిల్క్'. పురుగులను ఏరి మరో బాస్కెట్లో ఉంచుతారు. చంపకుండా వదిలేస్తారు. ఆ తర్వాత గూళ్ల నుంచి దారాన్ని తీస్తారు. ఈ పద్ధతిలో ఉత్పత్తి సామర్థ్యం తక్కువగా ఉంటుంది.

**మెరుగైన నాణ్యత**

అహింసా సిల్క్ కాటన్ మాదిరిగా కనిపిస్తుంది. ఏ కాలంలోనైనా ధరించొచ్చు. చెమటను పీల్చుకునే గుణం ఉంటుంది. దీనికి అంతర్జాతీయ నాణ్యతా సదస్సు అవార్డు(ఇంటర్నేషనల్ క్వాలిటీ సమ్మిట్- ఐక్యూస్)-2014 కూడా వచ్చింది. 176 దేశాల వస్తు నాణ్యతలో ఎంపిక కావడం గమనార్హం. అహింస సిల్క్ సృష్టికర్త వరంగల్ జిల్లా భూపాలపల్లి మండలం నాగారంకు చెందిన కుసుమ రాజయ్య. ఆయన ఆప్కోలో అధికారిగా పని చేసి రిటైరయ్యారు. ప్రస్తుతం గండిపేట మండలం మణికొండ దగ్గర పంచవటి కాలనీలో నివాసముంటున్నారు. అహింసా సిల్క్‌కు దేశ విదేశాల నుంచి ఆర్డర్లు వస్తున్నాయని రాజయ్య సంతోషం వ్యక్తం చేశారు. ఐతే బల్క్ ఆర్డర్ వస్తే సప్లయ్ చేసే స్థాయిలో మగ్గాలు లేకపోవడం ఇబ్బంది కలిగిస్తోందన్నారు.



# అద్భుతం.. అహింసా సిల్క్

మేడ్ ఇన్ హైదరాబాద్

ధర ఎక్కువైనా నాణ్యత మెరుగు

ఆర్గానిక్ కలర్స్‌తో నేత

ఆకట్టుకునే డిజైన్లతో పెరిగిన అమ్మకాలు

దేశవిదేశాల్లో ఎగుమతులు

ధర సాధారణ సిల్క్ కంటే ఒకటిన్నర రెట్లు అధికం

వస్త్ర ప్రేమికుల మనసు దోచుకుంటున్న ఉత్పత్తులు

కళాంకారీ డిజైన్లతోనూ ప్రయోగం

పట్టువస్త్రాల తయారీ అంటే పట్టుపురుగులను చంపాల్సిందే. ఇది అందరికీ తెలిసిన విషయమే. కానీ వాటి ప్రాణం తీయకుండా దారం తీసి సిల్క్ వస్త్రాలు నేయడం... వాటికి దేశవిదేశాల్లో డిమాండ్ ఉందంటే ఆశ్చర్యంగా ఉంది కదూ..! నిజమే అహింసా పద్ధతిలో దారాన్ని తీయగలిగే సాంకేతిక నైపుణ్యత మన తెలంగాణలోనే మొదలైంది. ఒక్క పురుగు ప్రాణం కూడా తీయకుండా సిల్క్‌ను ఉత్పత్తి చేస్తున్నారు. అందుకే దానికి 'అహింసా సిల్క్' అనే పేరు వచ్చింది. కాకపోతే సాధారణ పద్ధతి కంటే దీని ద్వారా ఉత్పత్తి సామర్థ్యం తక్కువ. అందుకే ధర కూడా ఎక్కువే. కానీ నాణ్యత, మన్నిక, ఉపయోగాలు మెండు. తెలంగాణలోనే ఉత్పత్తి అవుతున్న ఈ అహింసా సిల్క్‌కు అంతర్జాతీయ మార్కెట్‌లో ఫుల్ గిరాకీ ఉంది. రాజేంద్రనగర్ మండలం మణికొండ పంచవటికాలనీలో నివాసముండే రిటైర్డ్ ఆప్కో అధికారి కుసుమ రాజయ్య అనేక పరిశోధనల ఫలితమే ఈ బ్రాండ్.



సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ:

ఒక్క గ్రాము సిల్క్ దారం ఉత్పత్తికి 15 పట్టు పురుగులు చనిపోతాయి. ఒక్క పట్టు చీర ఉత్పత్తికి 50 వేల పట్టు పురుగులను చంపుతారని అంచనా. ప్రాణహాని లేకుండా వస్త్ర ఉత్పత్తి చేయలేమా? అన్న సందేహం నుంచి పురుడు పోసుకున్నదే 'అహింసా సిల్క్'! ఆప్కోలో అధికారిగా పని చేసిన కుసుమ రాజయ్య పట్టుగూళ్లను కొనుగోలు చేసి పురుగులను చంపకుండా దారాన్ని తీయడంలో విజయం సాధించారు. అయితే 100 కిలోల పట్టుగూళ్ల నుంచి పురుగులను చంపడం ద్వారా 80 కిలోల దారం వస్తుంది. అహింసా మార్గంలోనైతే కేవలం 16 కిలోల సిల్క్ మాత్రమే వస్తుంది. కానీ నాణ్యత మెరుగ్గా ఉండడంతో తన ప్రయోగం వ్యాపార, వాణిజ్య రంగంలోనూ రాణించింది. అలాగే అవార్డుల పంట పండించింది. 2008లో న్యూఢిల్లీలోని అహింసా ఇంటర్నేషనల్ సంస్థ అవార్డుతో సత్కరించింది. షైనింగ్ వరల్డ్ సంస్థ కంపాషన్ అవార్డును బహుకరించింది. తైవాన్ చెందిన ఓ సంస్థ



అహింసా పద్ధతిలో సిల్క్ తయారీ

ప్రతినిధి చూంగ్‌వాంచ్ ప్రత్యేకంగా నగరానికి వచ్చి సుప్రీం మాస్టర్ అవార్డును ప్రదానం చేశారు. ఇండోనేషియా మాజీ అధ్యక్షురాలు మెగావత్ సుకర్ణపుత్రి, ఆర్ట్ ఆఫ్ లాఫింగ్ సృష్టికర్త రవి శంకర్, మాజీ రాష్ట్రపతి ఆర్.వెంకట్రామన్ సతీమణి జానకి వంటి ఎందరో రాజయ్యను ప్రశంసించారు.



కుసుమ రాజయ్య తల్లిదండ్రులది చేనేత కుటుంబమైనప్పటికీ వ్యవసాయం చేసేవారు. వరంగల్ జిల్లా భూపాలపల్లి మండలం నాగారం స్వగ్రామం. అహింసా సిల్క్‌కు పేటెంట్ హక్కులు కూడా రాజయ్య పొందారు. తాను ఉత్పత్తి చేసిన దూప్యాన్ టై అండ్ డై వస్త్రం అమెరికాలోని వైట్‌హౌజ్‌లో రెపరెపలాడింది.

### విదేశీ డిజైనర్ల నుంచి ప్రశంసలు

అహింసా సిల్క్ ఉత్పత్తులకు దేశీయ ఫ్యాషన్ డిజైనర్లే కాదు.. విదేశీయుల నుంచి ప్రశంసలు వస్తున్నాయి. కాలిఫోర్నియా బెర్కిలీకి చెందిన చెరైల్ కొలందర్ నేచురల్ డయర్‌లో మాస్టర్. ఆమె 1969లోనే ఆరోరా సిల్క్‌ను స్థాపించి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందారు. ఎలాంటి రసాయనాలు లేకుండా సహజసిద్ధమైన రంగులతో ఉత్పత్తులు చేసి విక్రయిస్తున్నారు. చెరైల్ కొలందర్ 'అహింసా సిల్క్' వస్త్రాలను కొనుగోలు చేసి తన ఆరోరా సిల్క్ ద్వారా కాలిఫోర్నియాలో అమ్మకాలు సాగిస్తున్నారు. 25 ఏళ్లుగా ఐర్లాండ్‌లో సేవలందిస్తోన్న ఎథికల్ సిల్క్ కంపెనీ కూడా ఇక్కడి నుంచే దిగుమతి చేసుకుంటుంది. జర్మనీకి చెందిన డా.మాసియాలొంగేయర్ అనే ప్రముఖ డిజైనర్ కూడా అహింసా సిల్క్‌ను కొనుగోలు చేసి తన డిజైన్లతో ఫ్యాషన్ ప్రపంచాన్ని ఉర్రూతలూగిస్తున్నారు.

### తూకం తక్కువ..నాణ్యత ఎక్కువ

అహింసా సిల్క్ వస్త్రాల తూకం తక్కువగా ఉంటుంది. లైట్ వెయిట్ సాటిన్ వస్త్రాలను ఐర్లాండ్‌కు (మీటరు ధర రూ.700), 3 మీటర్ల వెడెల్పు కలిగిన జకార్డ్ ఫ్యాబ్రిక్స్ బెడ్ లినెన్(మీటరు ధర రూ.4 వేలు) ఎగుమతి చేస్తున్నారు. ఇంకా అనేక రకాల పట్టుచీరలు, సహజ సిద్ధమైన రంగులతో అన్ని రకాల ఫ్యాబ్రిక్స్‌లను ఉత్పత్తి చేస్తున్నారు. నేచురల్ కలర్స్‌తో కళాంకారి డిజైన్లతో సిల్క్ వస్త్రాలు తయారు చేస్తున్నారు. సాధారణంగా సిల్క్ అంటే చెమటను పీల్చుకోదన్న అభిప్రాయం ఉంటుంది. కానీ అహింసా సిల్క్ వస్త్రాలు కాటన్ మాదిరిగానే కనిపిస్తాయి. ఏ కాలంలోనైనా ధరించే వీలుంటుంది. చెమటను పీల్చే గుణం దీనికి ఉంది. సాధారణ సిల్క్ కంటే ధర ఒకటిన్నర రెట్లు అధికంగా ఉంటుంది. వివరాలకు www.ahimsasilks.com అనే వెబ్‌సైట్‌లో చూడొచ్చు.



### దశాబ్దాల పరిశోధన ఫలితం

రెండు దశాబ్దాల ప్రయోగ ఫలితానికి ఇప్పుడిప్పుడే సార్థకత లభిస్తోంది. మనం ధరించే వస్త్రాలను ఉత్పత్తి చేసేందుకు ఇతర ప్రాణులను చంపొద్దన్నదే నా అభిమతం. దేశ విదేశీ ఫ్యాషన్ డిజైనర్లు, వస్త్ర వ్యాపారులు గుర్తించారు. ఎన్నో దేశాలకు చెందిన వారు మా ఇంటికి వస్తున్నారు. మా దగ్గరున్న వైవిధ్యమైన ఉత్పత్తులను చూసి ఆశ్చర్యపోతుంటారు. అయితే పెద్ద ఎత్తున వచ్చే ఆర్డర్లను తీసుకోలేకపోతున్నాం. కానీ సమయం ఇస్తే చేసి ఇచ్చేందుకు రెడీ ఉన్నాం.

–కుసుమ రాజయ్య, అహింసా సిల్క్ యజమాని

### యూఎస్‌లో ఆదరిస్తున్నారు..

సిల్క్‌లన్నింటి కంటే భిన్నమైనది అహింసా సిల్క్. ఇండియాలో ఎక్కడ నాణ్యమైన సిల్క్ ఉత్పత్తి అవుతుందని శోధించగా అహింసా సిల్క్ కంటబడింది. ఇతర పద్ధతుల్లో ఉత్పత్తి చేసే సిల్క్ కంటే వీటిని యూఎస్‌లో ఆదరిస్తున్నారు. అనేక మంది చిన్న డిజైనర్లు వీటిని ఎంచుకుంటున్నారు. నేను రాసిన 'ఏ సిల్క్ వర్కర్స్ నోట్‌బుక్' పుస్తకంలోనూ ఇదే విషయాన్ని చెప్పా.

–చెరైల్ కొలందర్, ఆరోరా సిల్క్, యూఎస్‌ఏ



### పర్యావరణహితం అహింసా సిల్క్

ఐర్లాండ్‌లో పర్యావరణహితమైన సిల్క్ లేదు. ప్రాణహాని లేకుండా తయారు చేసే సిల్క్‌ను ప్రజలు స్వాగతిస్తారు. సాధారణమైన దాని కంటే ఇది భిన్నంగా ఉంటుంది. అందుకే నా కంపెనీ ద్వారా అందిస్తున్నా. సిల్క్ ఖరీదైనది. అందుకే వేడుకల సమయంలోనే కొనుగోలు చేస్తారు. అహింసా సిల్క్ నాణ్యతతో కూడిన అందమైనది. అన్నింటి కంటే ఎకోఫ్రెండ్లీ. ఉష్ణోగ్రతలను నియంత్రిస్తుంది. సౌకర్యవంతంగా ఉంటుంది.



–ఈవా, ది ఎథికల్ సిల్క్ కంపెనీ, ఐర్లాండ్

# అహింసా సిల్క్..!



- 'పట్టు'పై తెలంగాణ అధికారి ఘనత
- వరంగల్ జిల్లావాసి కుసుమ రాజయ్య సృష్టి
- గాంధీ కల సాకారం
- పేటెంట్ హక్కులు సొంతం
- అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్
- తెలంగాణవాసి కావడం వల్లే గుర్తింపు లేదు

ఒక్క గ్రాము సిల్క్ దారం ఉత్పత్తికి 15 పట్టు పురుగులు చనిపోతాయి. అంటే 1500 పట్టుగూళ్లు నీళ్లల్లో వేడి చేస్తే 100 గ్రాముల సిల్క్ వస్త్రం తయారవుతుంది. ఒక్క పట్టు చీర ఉత్పత్తికి 50 వేల పట్టు పురుగులను చంపాలన్నట్లు..! పట్టుపురుగులను చంపకుండా పట్టుతయారు చేయాలనే దృఢసంకల్పం హైదరాబాద్ నారాయణగూడలోని ఆప్కో ప్రధాన కార్యాలయంలో ప్రొక్యూర్‌మెంట్ అధికారి కుసుమ రాజయ్యకు కలిగింది. ఇందుకు దశాబ్దం పాటు అనేక ప్రయోగాలు, పరిశోధనలు చేశారు. తొలుత తన ప్రావిడెంట్ ఫండ్ నుంచి రూ.80 వేలను ఈ ప్రయోగాలకే వెచ్చించారు. పట్టుగూళ్లను కొనుగోలు చేసి తను రూపొందించుకున్న పద్ధతిలోనే పట్టును తీసే ప్రయత్నం చేశారు. 100 కిలోల పట్టుగూళ్లకు కేవలం 16 కిలోల పట్టు మాత్రమే వచ్చింది. సాధారణ పద్ధతిలోనైతే 80 కిలోలు వచ్చేది. వచ్చిన కొద్దిపాటి పట్టుతోనే వస్త్రాలను నేయించారు. ఐతే అనూహ్యంగా సాధారణ పట్టు కంటే నాణ్యమైనదిగా ఉండడంతో తన లక్ష్యం నెరవేరింది. ఇక వెనుదిరిగి



చూడకుండా అనేక ఉత్పత్తులకు శ్రీకారం చుట్టారు. తొలుత శ్రీవెంకటేశ్వరస్వామికి అంగవస్త్రం, అమ్మవారికి చీరలను నేయించారు. నేడు యూకే, యూరప్ దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. ఐతే మిత్రుల సలహాతో 2002లో పేటెంట్ హక్కుల కోసం దరఖాస్తు చేశారు. కేంద్ర పెటేంట్ కార్యాలయం పేటెంట్ హక్కులు కల్పిస్తూ తేదీ.10-05-2006న ఉత్తర్వులు జారీ చేసింది.

## ప్రశంసల వెల్లువ

కుసుమ రాజయ్య సృష్టించిన అహింసా పట్టుకు దేశ విదేశాల నుంచి ఎన్నో ప్రశంసలు అందాయి. 2008లో న్యూఢిల్లీలోని అహింసా ఇంటర్నేషనల్ సంస్థ అవార్డుతో సత్కరించింది. షైనింగ్ వరల్డ్ అనే సంస్థ కంపాషన్ అవార్డును బహుకరించింది. తైవాన్‌కు చెందిన ఓ సంస్థ ప్రతినిధి చూంగ్ వాంచ్ ప్రత్యేకంగా నగరానికి వచ్చి సుప్రీం మాస్టర్ అనే అవార్డును ప్రదానం చేశారు.

## ప్రేరణ

కుసుమ రాజయ్య ఆప్కోలో పని చేసేవారు. ఐతే 1990లో అప్పటి రాష్ట్రపతి ఆర్.వెంకటరామన్ సతీమణి జానకీ ఆప్కోలో చీరలను కొనుగోలు చేశారు. ఆ సందర్భంలో ఆమె పట్టును తయారు చేసే విధానాన్ని తెలుసుకున్నారు. దాంతో ఆమె పట్టు పురుగులను నీళ్లల్లో మరిగించి చంపకుండా తయారు చేయలేరా? అని ప్రశ్నించారు. దాన్నే సవాల్‌గా స్వీకరించి ప్రయోగాలు చేసి విజయం సాధించాడు రాజయ్య .

**మన సంస్కృతిలో పట్టు వస్త్రాల ప్రాధాన్యం అంతాఇంతా కాదు. పండుగొచ్చినా, పబ్బ మొచ్చినా పట్టు బట్టల సందడే. ఐతే ఆ పట్టు ఎలా తయారవుతుందో తెలిస్తే మనస్సు కలిచివేయక తప్పదు మరీ. పట్టుగూళ్లను మరిగే నీటిలోవేసి అతి క్రూరంగా లక్షలాది ప్రాణులను చంపితేగానీ పట్టు తయారవదు. ఒక పట్టు చీర తయారుకావడానికి వేలకొలది పట్టు పురుగులను చంపేయాల్సిందే. మన ఆడంబరాల కోసం ప్రాణులను బలిచేయడం ఎంతవరకు సమంజసం? ఎలాంటి హింస లేకుండా సిల్క్ దారం తయారు చేయలేమా? అనే ఆలోచనలనుంచి పుట్టినదే ఈ అహింసా సిల్క్.**

**-సిటీబ్యూరో, టీమీడియా**

## ప్రముఖుల ఆదరణ

ఢిల్లీ ముఖ్యమంత్రి షీలాదీక్షిత్, ఇండోనేషియా మాజీ అధ్యక్షురాలు మెగావతి సుకర్ణపుత్రి, సినీ నటి అక్కినేని అమల, ఆర్ట్ ఆఫ్ లాఫింగ్ సృష్టికర్త రవిశంకర్ వంటి వారెందరో రాజయ్య వద్ద వస్త్రాలను కొనుగోలు చేశారు. కంచి మఠంకు కూడా రాజయ్య నేయించిన అహింసా సిల్క్ వస్త్రాలు వెళ్లాయంటే ఎంత ప్రాశస్త్యాన్ని పొందాయో అర్థమవుతోంది.

## సిల్క్ తయారీలో పద్ధతి

**సాధారణ సిల్క్**

స్టెప్ 1: రైతులు కొకున్స్(పట్టు గూళ్లు) తూకం వేసి విక్రయిస్తారు.
స్టెప్ 2: దారం తయారు చేసేవారు వాటిని వేడి నీటిలో వేస్తారు. పట్టు గూళ్లల్లో ఉన్న పట్టు పురుగులు మాడి చనిపోతాయి.
స్టెప్ 3: కొకున్స్‌ను 15 నుంచి 20 నిమిషాల పాటు నీళ్లల్లో మరిగిస్తారు. 70-90 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలో నీళ్లను వేడి చేస్తారు.

నాణ్యత: నీళ్లల్లో మరిగించడం ద్వారా 90 శాతం దారం తయారవుతుంది. వేసవిలో ధరించడం ఇబ్బందిగా ఉంటుంది. చెమటను పీల్చుకోవు. ఇవి మెరుస్తాయి. ధర సాధారణంగా ఉంటుంది.

**అహింసా సిల్క్ తయారీ**

స్టెప్1: రైతుల నుంచి గూళ్లను కొనుగోలు చేసిన తర్వాత వాటిని బాస్కెట్‌లో విశాలంగా ఉంచుతారు.
స్టెప్ 2: వాటిని 8 నుంచి 10 రోజులు వదిలేస్తారు.
స్టెప్ 3: పట్టు పురుగులు గూళ్లను చీల్చుకొని బయటికి వచ్చేస్తాయి.
స్టెప్ 4: పురుగులను ఏరి వేరొక బాస్కెట్లో ఉంచుతారు. వాటిని హింసంచకుండా, చంపకుండా వదిలేస్తారు.

నాణ్యత: కాటన్ మాదిరిగా కనిపిస్తుంది. ఏ కాలంలోనైనా ధరించవచ్చు. చెమటను పీల్చే గుణం అహింసా సిల్క్‌కు ఉంటుంది. ఐతే ఈ సిల్క్ కొంచెం డల్‌గా కనిపిస్తుంది. సాధారణ సిల్క్ మాదిరిగా మెరువదు. సాధారణ సిల్క్ ధర కంటే ఒకటిన్నర రెట్లు అధికంగా ఉంటుంది.





## రాజయ్య గురించి..

రాజయ్య పద్మశాలి కుటుంబానికి చెందిన వారు. ఐతే తల్లిదండ్రులు వ్యవసాయం చేసేవారు. వీరిది వరంగల్ జిల్లా భూపాలపల్లి మండలం నాగారం గ్రామం. ఉన్నత విద్యాభ్యాసం పూర్తి చేసుకొని ఉద్యోగం సంపాదించారు. ఆయనకు ఇద్దరు కొడుకులు క్రాంతికిరణ్, ఉదయ్‌కిరణ్, కూతురు అవని, భార్య సావిత్రి అందరూ తన ప్రయోగాల్లో సహకరించిన వారే.

## తెలంగాణలో పుట్టడమే శాపం

నేనెంతో కష్టపడి చదుకున్నా. ఉద్యోగం సంపాదించా. అహింసా పట్టును తయారు చేసి పేటెంట్‌ను సాధించా. ఈ ఉత్పత్తుల గురించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులుగా పని చేసిన అందరికీ చెప్పా. గవర్నర్లకు వివరించా. రాష్ట్రపతులకు చూపించా. అంతర్జాతీయ స్థాయి సంస్థలు నన్ను గుర్తించి అవార్డులు ఇచ్చాయి. కానీ ప్రభుత్వం నుంచి సరైన గుర్తింపు, ప్రోత్సాహం రాలేదు. దీనికి కారణం నేను తెలంగాణలో పుట్టడమే.

-కుసుమ రాజయ్య

# Fabric of compassion

**OFFBEAT** It's silk but woven in a non-violent way. Read on to find out about Kusuma Rajaiah's brand of 'Ahimsa'

This is silk to gladden the heart of both the aesthete and the animal lover. Aptly named 'Ahimsa silk", the material is obtained through compassionate means. The silkworm when it turns into a moth, is allowed to break free from the cocoon and fly away.

The swabs left behind are then spun into yarn. How many of us know that to make one silk sari through the usual process, 40,000 to 50,000 worms are destroyed, creatures that would otherwise live out their life cycle as butterflies and help in pollinating flowers and keeping the fields of farmers free of pests?

So one can understand why Kusuma Rajaiah feels a sense of deep fulfilment. He is the inventor of silk got through non-violent methods and his work affirms the spirit of an ancient philosophy that considers all creatures equally important in the web of creation.




**BEAUTY SANS PAIN** Kusuma Rajaiah with an array of Ahimsa silks

### Bloodless revolution

While participating in an exhibition organised recently by the Crafts Council of India at the Lalit Kala Akademi, Rajaiah who is Technical Officer in the Andhra Pradesh Handloom Weavers' Cooperative Society(APCO) took time off from meeting customers at his stall to explain about his bloodless revolution in the cause of Nature and beauty.

It all began when Janaki Venkataraman, the wife of the former President of India, R. Venkataramam visited Hyderabad. She enquired of an officer of the APCO whether they had silk saris, which did not involve the killing of the worms. "When actor Amala who is deeply involved with the activities of the Blue Cross also wanted to make a similar purchase, it accelerated my interest and I began doing research," says Rajaiah. "By 1992, I managed to produce two sample saris."

In the conventional method of production, the worms which spin their cocoons out of silk thread to protect themselves from predators, are boiled alive just seven days short of freedom as it is believed that the silk is at the finest at this stage.

"I encountered a few problems while making Ahimsa silk. Since the yarn is twisted and more elastic, it is difficult to weave. Also because it is finer yarn, it cannot be reeled and has to be machine spun. The Lohia Mills in Chattisgarh helped me in the production. Not everyone can weave this. I have identified weavers in Nalgonda district but the wages are higher than for normal silk. I have to pay them Rs.1, 000 per sari."

Rajaiah has a range of 30 designs — Kanchipuram, Kalakshetra, Ikkat and Jamdhani — as also Kalamkari printed saris in beautiful, rich colours. He also produces salwar kameez sets and stoles as well as dhotis with half fine zari since " pure zari also contains silk thread."

The saris are available at a flat rate of Rs.4, 600. "It is impossible to bring down the cost further," he says.

### Won't wrinkle

Ahimsa silk does not wrinkle and is more comfortable to wear than the conventional one as it has more air permeability, points out Rajaiah who was recently given a patent for the invention of eco-friendly method of manufacturing mulberry silk yarn.

"Maneka Gandhi helped me a lot in the beginning," he says. Those who have purchased his silk include Amala, Megawati Sukarnoputri, Sheila Dixit, Ganapati Sachidanandaswamy and some Jain groups.

One of his best customers is Jennifer Yost from the U.S. who made a long dress for her wedding out of this fabric.

"The news item and photograph appeared in the *New York Morning Star*," he informs you proudly.

(e-mail:designer_weaves@rediffmail.com or info@ahimsasilks.com,

KAUSALYA SANTHANAM

MAKING A DIFFERENCE

HANS 29/3/2015

# Mahatma's Ahimsa spares the silkworm

**Wear silk, but must you slaughter silkworms? Not necessarily, says, Kusuma Rajaiah who revolutionised the process of making a silk saree with his Ahimsa Silk**

INDU CHINTA

In 1991, Janaki Venkataraman came visiting to Hyderabad. As was the custom, a few employees with the then Andhra Pradesh State Handloom House (APCO), carried the best of silk sarees for the former President's wife. A thoughtful woman that she was, she asked them if they had a saree that was woven without sacrificing fifty thousand silkworms. Yes, you read it right. As many as fifty thousand silkworms make one silk saree. So our flummoxed APCO folk went back with their sarees, and posed the same question to their in-house technocrat in handloom technology

Little would Mrs. Venkataraman have anticipated that her question was going to spark a lifelong effort to save the silkworm. Kusuma Rajaiah, a 59 year-old handloom specialist from Hyderabad, Telangana has been leading a lone-crusade against slaughtering silkworms for over 25 years now. These "ill-fated voiceless insects are "born to die", he laments. "What businesses have we to interrupt their natural life-cycle?"

"In earlier times, tradition was to wear and wed in madhuparkalu, garments made from cotton for the bride and groom. Even the richest stuck to the code. Today, even the poorest of men buy silk for such occasions. They do not mind being cheated. We are that corrupted with silk for the sake of richness and grandiose. It's a show of wealth!" I couldn't agree more. I also feel guilty as I am reminded of the heaps of silk that my family bought for a wedding and images of cocoon slaughter float before my eyes.

We go back in time to 1991, when it all began. The then President's visit left Rajaiah enough food for thought. After much careful study, he made the impossible happen. He made his first Ahimsa silk saree the next year, setting the silkworms free.

"In the conventional method," he explains, "a thousand yards of silk filament is produced from one cocoon. And 95 percent of it is usable". The conventional method is the one where live cocoons are mercilessly treated with hot air or boiling water to obtain unbroken filament. This has become standard practice of not allowing the silkworm to leave the cocoon. If the insect leaves, the filament breaks, and the processor cannot have continuous filament.

However, Rajaiah waits for the insect to break out of the cocoon. Never mind the discontinuity in filament. So the filament obtained from the Ahimsa method is only 15 to 16 percent usable. The major challenge becomes commercial viability. Hence, there are few takers.

"My process is also time-consuming and labour-intensive," he adds as a matter of fact. But, unlike its cruel counterpart, "Ahimsa silk is air-permeable and wrinkle-free."

His next task was to ensure quality of the yarn produced. After much trial and error, and "burning his fingers", he figured Ahimsa silk would be of better quality if it were mill-spun rather than hand-spun. He ran from pillar to post looking for a mill that would be so kind as to allow his brand of silk to be spun. Rajaiah persisted with the Lohia group for three months, writing to them repeatedly and visiting their Hyderabad office, before they allowed him to explain his cause and concept. "I had to go Raipur in Chhattisgarh. First I had to reach Nagpur and from there, I sat in a passenger train to Raipur, in bone-biting cold!" The silver lining is that the journey had a happy ending, and has resulted in an enduring relationship between Rajaiah and the Raipur mill. To this day, he sends his worm-free cocoons to Raipur, and they send him back Ahimsa yarn. He remembers, nostalgically, "For the first time, I sent 100 kilos of pierced cocoons, and they sent me 16.5 kilos of yarn" - The 15 to 16 percent usability of Ahimsa filament, so to speak.

He admits rather modestly that he did not know he could be granted a patent for his Ahimsa concept. "I was rather naive. I had no idea until some well-wishers urged me to patent my innovation. Back then in 2001, in Hyderabad, there was neither the right person nor place where I could apply for one." So, he went to the Patent Office in Chennai. There, the officials were rather aghast and furious that not only did he not apply for a patent, but by then he had let the press in on his kind method. "They were very helpful. They acted on their heels to get me a patent for Ahimsa silk in the name of "Eco-friendly Method of Manufacturing Mulberry silk (Bombyx Mori) Yarn".

The press coverage, which may not have given him soaring popularity, did earn him a niche international clientele and repute. Ahimsa silk has since made inroads into countries and celebrity wardrobes around the world. "You are the first one to know that my silk has reached the Duchess of Cornwall... and then of course, Megawati Sukarnoputri." Earlier this year, he wove an exquisite Ahimsa silk in Kalamkari print and dye for the Obamas.

CS Ramalakshmi, the former Commissioner of Sericulture, shares her thoughts with us. "Cost is certainly a significant factor. Ahimsa silk is more expensive than conventional silk. Also, powerlooms and to an extent, even handlooms require long fibre." She adds further that the reason Rajaiah is unable to make a mark is also because of low visibility.

In 2007, the officers in charge of the state government's Handloom and Textiles were extremely supportive of his initiative, and Rajaiah's future seemed bright. An application was sent to the Union Ministry of Textiles nominating Rajaiah for the Padma awards. "Now, of course, it must be lost in the sea of government paperwork," he never followed it up.

Every governor, chief minister, and the handlooms minister were presented Ahimsa silk on their birthdays. In fact, one of the governors wrote to Rajaiah about how immensely touched he was by this gesture. But, the tradition has died.

What lives on is the spirit and ethics of non-violence. Gandhiji once sent a message to the Indian silk industry asking it to produce silk that spared silkworms. "What can be more rewarding than realising Mahatma's dream!" concludes Kusuma Rajaiah.


Kusuma Rajaiah

# SILK 'dewormed and classy'



Photos: S. Muralidhar

**It may have started as a 'save the silk worms' initiative but today, Ahimsa or peace silk is a style statement touted by acclaimed fashion designers around the world.** ANUSHYA MAMTORA **takes the path less trod and finds out how peace silk is faring among Indian buyers and where the enviro-conscious can buy guilt-free silk or other alternatives**

